**కథ**

**నానిగాడిని ఎత్తుకొని ముద్దులాడుతోంది వాసవి. ఏదో పని మీద హాల్లోకి వచ్చిన నన్ను చూసి చటుక్కున వాడ్ని దించి తన రూంలోకి వెళ్ళిపోయింది. వాడు 'అక్క' అంటూ వచ్చీరాని మాటలతో వత్తి పలుకుతూ వాసవి రూం వైపు చెయ్యి చూపాడు. వాడ్ని తీసుకొని కిచెన్‌లోకి వెళ్ళాను. ఎందుకో ఆ పిల్లని చూస్తేనే నా మనసంతా అదో విధంగా మారుతుంది, మూడీగా అయిపోతాను.**

# ఇది సవతి ప్రేమ్యాణము

వాసవి ప్రభాకర్ మొదటి భార్య కూతురు. ఐదు సంవత్సరాల వయసులోనే వాసవి తల్లిని కోల్పోయింది. వాసవి అమ్మమ్మగారి ఇంట్లో ఉండటంతో ఆ పిల్లని తీసుకు రావటానికి బయలుదేరిన ప్రభాకర్, రాధికల బైక్ యాక్సిడెంట్‌కి గురి కావటంతో రాధిక అక్కడికక్కడే మరణించింది. భార్య రాధిక మరణం కళ్ళారా చూడటంతో ఒక రకమైన విరక్తిని పెంచుకొన్న ప్రభాకర్ వాసవిని మంచి రెసిడెన్షియల్ కాన్వెంటులో ఉంచి చదివించసాగాడు. ఉదయం పది గంటల నుండి రాత్రి పది గంటల వరకు ఆఫీసు పనిలో తలమునకలు అయ్యేవాడు. అలా పనిలో పడి తన బాధను మర్చిపోయేందుకు ఎంతో ప్రయత్నించేవాడు. పాపను చూసుకొనేందుకు మళ్ళీ పెళ్ళి చేసుకోమని ఎందరు చెప్పినా వినలేదు ప్రభాకర్. చిన్నతనంలోనే తల్లిని తరువాత తండ్రిని పోగొట్టుకోవటంతో అంత బాధ్యతగా చెప్పేవాళ్ళు లేక కొంత పెళ్ళి మాట తలపెట్టలేదు. కూతురు పోయిన దుఃఖంలో ఉన్న అత్తగారి వద్ద పాపను వదలటం ఇష్టంలేక హాస్టల్‌లో ఉంచి చదివించసాగాడు. కానీ పాపకి ఇప్పుడు పది సంవత్సరాల వయసు వచ్చింది. ఆడపిల్లకి తల్లి ఆదరణ, అనురాగం అవసరమయ్యేది ఈ వయసు నుంచే కాబట్టి ఇంటికి తీసుకురావాలని నిర్ణయించుకున్నాడు. పెళ్ళి చేసుకున్న తరువాత ఇంటికి తీసుకురావాలని నిశ్చయించుకొని ప్రయత్నాలు మొదలుపెట్టాడు. తన పరిస్థితి వివరించి అలా ఇష్టపడే వాళ్ళను మాత్రమే చేసుకోవాలనుకున్నాడు. కానీ పది సంవత్సరాల కూతురు ఉన్న ఆ తండ్రిని భర్తగా స్వీకరించటానికి ఎవరూ ముందుకు రాక చాలా సంబంధాలు తప్పిపోయాయి.

ఆ పరిస్థితులలో ప్రభాకర్ సంబంధం అన్నయ్య దృష్టికి వచ్చింది. తండ్రి లేని నాకు, అమ్మకి కూడా నిరుపేద అన్నయ్యే ఆధారం. టెన్త్ క్లాస్ వరకు పెద్దగా ఖర్చులేని గవర్నమెంట్ స్కూల్‌లో చదివించిన అన్నయ్య ఇక నావల్ల కాదు అనేశాడు. దాంతో ఖాళీగా ఉన్న నాకు పెళ్ళి ప్రయత్నాలు మొదలుపెట్టారు. నేను పెద్ద అందగత్తెను కాను. అలాగని అనాకారిని మాత్రం కాదు. కానీ అందం, చదువు, డబ్బు ఏదీ లేని నన్ను చేసుకోవటానికి ఏ స్థాయి వాళ్ళు కూడా ఇష్టపడలేదు. అలా నెలలు, సంవత్సరాలు గడిచే కొద్ది అన్నయ్య పాలిట గుదిబండలా, వదిన దృష్టిలో శని దేవతలా తయారయ్యాను. పేద కుటుంబం అయినా మర్యాదస్తులు అని అణుకువగల ఇలాంటి కుటుంబంలోని ఆడపిల్ల అయితే తనకు అనుకూలంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో ప్రభాకర్ నన్ను చూడగానే పెళ్ళికి ఒప్పుకొన్నారు. పది సంవత్సరాల కూతురు ఉంది ఇతనికా? అనిపించేటట్లు ఉంది అతని చక్కటి రూపం.

మంచి ఉద్యోగం, చూడగానే ఆకట్టుకొనే అతని పర్సనాలిటీ అతను రెండో పెళ్ళివాడైనా పెళ్ళికి ఒప్పుకొనేలా చేశాయి. అన్నిటికన్నా ముందు పెళ్ళిళ్ళ పరుగుపందెంలో ప్రతిసారీ ఓడిపోయే అన్నయ్య, ఈసారి చాలా సంతోషంగా ఉన్నాడు. అమ్మ కూడా ఎంతో హితవు చెప్పింది. ''అతనికి ఏం తక్కువ? కేవలం రెండో పెళ్ళి వంకతో ఈ సంబంధం తప్పిపోతే ఇంక నీకు పెళ్ళి చేసే శక్తి అన్నయ్యకు లేదు'' అంటూ. నాకు కూడా అంతకన్నా మార్గం లేదు కాబట్టి ఇష్టమో? అయిష్టమో తెలియని సందిగ్ధంలో మారు మాట్లాడకుండా తాళి కట్టించుకున్నాను.

పెళ్ళి అయిన తరువాత తెలిసింది. రెండో పెళ్ళి పేరుతో అతను నాకు దక్కాడు కానీ నాలాంటి ఏ అర్హతా లేని దానికి కలలో కూడా అంతమంచి భర్త దొరకడు అని. మంచి ఇల్లు, చక్కటి భర్త, కొత్త వాతావరణం నాలో కొత్త అందాలతోపాటు కొత్త ఆలోచనలు కూడా పెంచింది. కాపురానికి వచ్చిన కొత్తలోనే ఆయన చెప్పారు-

''చూడు విజయా! నేను ఈ పెళ్ళి చేసుకున్నది వాసవికి తల్లి ప్రేమ దొరకాలని. లేకుంటే నేను మళ్ళీ పెళ్ళి చేసుకొనే ఉద్దేశ్యం నాకు లేదు. అలాగని నిన్ను నిర్లక్ష్యం చేస్తానని అనుకోకు''

నిజంగానే ఆయన అన్నమాట నిలబెట్టుకొని నన్ను ఎంతో ప్రేమగా చూడసాగారు. కానీ నేను ఏనాడూ వాసవిని ఆదరించలేదు. ప్రేమగా పలకరించలేదు. అసలు దానితో మాట్లాడేదాన్ని కాదు. ఆయన ఉన్నప్పుడు ఏదో పొడిపొడిగా రెండు మాటలు మాట్లాడేదాన్ని. ఆ తరువాత ఆయన ఆఫీసుకు వెళ్ళిపోగానే అసలు మాట్లాడేదాన్ని కాదు. మొదట్లో ఎంతో ఉత్సాహంగా దగ్గరికి రాబోయింది. ఏవో కబుర్లు చెప్పేది. నేను సీరియస్‌గా ఉండటంతో భయపడిపోయి, ఆ పిల్ల కూడా నిదానంగా నాతో మాట్లాడటం తగ్గించి వేసింది. ఎంతో అవసరం అయితే ఒకటి, రెండు పొడి పొడిగా మాట్లాడి ఊరుకొంటుంది. ప్రొద్దుటే లేవగానే చక్కగా స్నానం చేయటం, యూనిఫాం వేసుకోవటం, డైనింగ్ టేబిల్ దగ్గరకు వచ్చి బ్రేక్‌ఫాస్టు చేయటం, లంచ్ బాక్స్ సర్దుకొని స్కూల్ బ్యాగ్ తగిలించుకొని సైకిల్‌పై స్కూల్‌కి వెళ్ళిపోయేది. అంతే తప్ప ఏ రోజూ నా హెల్ప్ తీసుకొనేది కాదు. నేను కూడా ఏమైనా కావాలా? అని అడిగే దాన్ని కాదు. సాయంత్రం స్కూల్ నుంచి రాగానే స్నానం చేసి ఫ్రెష్ అప్ అయి కాసేపు టీవీ చూసేది. ఆ తరువాత తన రూంలోకి వెళ్ళి ఏదైనా వర్క్ వుంటే చేసుకొని చదువుకునేది. తనకి ఆకలి అనిపించినపుడు వచ్చి భోంచేసి పడుకొనేది. ప్రభాకర్ వచ్చేసరికి నిద్రపోయేది. చక్కటి డిసిప్లిన్ వున్న పిల్ల. ఎవరికైనా అలాంటి ఆడపిల్ల వుంటే ఎంత బాగుండు అన్పించేలా వుంటుంది వాసవి.

మొదట్లో ఏదైనా పిక్చర్‌కి వెళ్ళాలన్నా, ఫంక్షన్‌కి వెళ్ళాలన్నా-''వసూ త్వరగా రెడీకా. మనం బయటకు వెళుతున్నాం'' అంటూ కేకేసేవారు ప్రభాకర్. తండ్రి వెంట ఎంతో హుషారుగా బయలుదేరేది వాసవి. ఆ పిల్లతో కలిసి వెళ్ళటం ఇష్టంలేకపోయినా ఆయన కోసం తప్పనిసరిగా వెళ్ళేదాన్ని. కానీ రాను రాను ఏదో వంక పెట్టి సండే రోజు బయటికి వెళ్ళటానికి కూడా ఇష్టపడేదాన్ని కాదు. నా మనసు గ్రహించినట్లుగా తర్వాత తనే ''నేను చదువుకోవాలి, రాను'' అనేది. నేను హమ్మయ్య అని ఊపిరి పీల్చుకునేదాన్ని.

ఒకరోజు వాసవి స్కూల్ నుండి ఇంటికి మధ్యలోనే వచ్చేసింది. ఏం చేస్తుందా అని దాని రూంలోకి వెళ్ళాను. ఒళ్ళు ఎరగని జ్వరంతో మూలుగుతూ మంచంపై పడి ఉంది. జాలిగా అన్పించి టాబ్లెట్, మంచినీళ్ళు తీసుకొని వెళ్ళి

లేపాను. తీసుకొని మౌనంగా వేసుకొంది. మళ్ళీ అంతలోనే మగతలోకి జారిపోతూ ''థాంక్స్'' అంది. దిండ్లు సరి చేస్తూ వెనుతిరగబోయేను. మళ్ళీ తలతిప్పి చూశాను. వాసవి దిండు క్రింద ఏదో ఉంది. వెనక్కి వచ్చి పైకి తీశాను. చిరునవ్వుతో ఎంతో అందంగా, ప్రశాంతంగా ఉన్న రాధిక ఫొటో. ఆ ఫొటో అలాగే పెట్టి అన్యమనస్కంగా బయటికి వచ్చేశాను.



నాలో ఏదో తెలియని అలజడి. వాసవి చాలా అందంగా వుంటుంది, అచ్చు వాళ్ళ అమ్మలాగే. ఆ పిల్లని చూడగానే నాకు వాళ్ళ అమ్మ రూపం గుర్తుకు వస్తుంది. నాలో ఒక రకమైన ద్వేషం మొదలైంది. వాసవిని పూర్తిగా పట్టించుకోవటం మానేశాను. వాసవి కూడా ఎక్కువగా తన రూంలోనే గడుపుతుంది. ప్రభాకర్‌కి అనుమానం రాకుండా జాగ్రత్త పడసాగాను. ఆయన ముందు కొంచెం బాధ్యత ఉన్నట్లుగా, కొంచెం ప్రేమ ఉన్నట్లుగా నటించసాగాను. బహుశా సవతి ప్రేమ అంటే ఇదేనేమో?

ప్రోగ్రెస్ రిపోర్టు మీద సంతకం పెడుతూ ఆరోజు ఉదయం వాళ్ళ డాడీ ఎంతో మెచ్చుకున్నారు. ఆ పిల్ల కళ్ళు ఆనందంతో తళుక్కుమన్నాయి. నా కళ్ళు ద్వేషంతో భగ్గుమన్నాయి. నావైపు చూసిన వాసవి మౌనంగా అక్కడి నుంచి వెళ్ళిపోయింది. కానీ అది విసిరిన చూపు నా గుండెల్లో ఎక్కడో గుచ్చుకుంది.

నేను తల్లిని కాబోతున్నానని తెలిసి ప్రభాకర్ అమ్మని తీసుకు వచ్చారు. అమ్మకి వాసవి అంటే ఎందుకో అభిమానం. బంగారంలాంటి పిల్ల అంటుండేది. అంతేకాకుండా పిల్లని జాగ్రత్తగా చూసుకోమని పదే పదే చెప్తుండేది. అమ్మ నన్ను, వాసవిని కూడా శ్రద్ధగా చూసేది. వాసవికి చక్కగా తలంటు పోయటం, జడ వేయటం, తినటానికి ఏం కావాలో అడిగి చేసి పెట్టేది. వాసవి కూడా అమ్మమ్మ, అమ్మమ్మ అంటూ అమ్మకి బాగా చేరువ అయింది.

పండులాంటి బాబుని చేతుల్లోకి తీసుకొని ఆయన ఎంతో మురిసిపోతుంటే చాలా గర్వంగా ఫీలయ్యాను.

''డాడీ నేను తమ్ముడిని ఎత్తుకోవచ్చా?'' ఉబలాట పడిపోతూ అడిగింది వాసవి. ఓహో తండ్రి ప్రేమని షేర్ చేసుకోవటానికి ఇది కూడా ఉంది కదా. అని నా ఆనందం అంతా చప్పున ఊదేసినట్లు ఆరిపోయింది.

''తమ్ముడు ఇప్పుడే పుట్టాడు కదమ్మా కొంచెం పెద్దయ్యాక ఎత్తుకొందువు గానిలే'' ఆయన సమాధానం చెప్పారు కూతురితో.

నేను మౌనంగా కళ్ళు మూసుకున్నాను. ''మమ్మీని రెస్టు తీసుకోనీ. డిస్టర్బ్ చేయకు'' అంటూ వాసవిని తీసుకొని బయటికి నడిచారు.

నేను పూర్తిగా కోలుకునేదాకా వుండి అమ్మ వెళ్ళిపోయింది.

నెలలు గడిచే కొద్దీ బాబు ఆలనా, పాలనా, వాడి ముద్దుచేష్టలతో క్షణం తీరిక దొరకటం లేదు. వాసవికి నానిగాడు అంటే వల్లమాలిన ప్రేమ. ఆ సంగతి నాకు తెలుసు. కానీ వీలైనంత వరకు బాబుని ముట్టుకోనిచ్చేదాన్ని కాదు. దానికి వాడిని ఎత్తుకోవాలన్నా, తాకాలన్నా కూడా భయమే నేను వచ్చి లాక్కుపోతానని.

ఆదివారం కావటంతో ఆయన కూడా ఇంట్లోనే ఉన్నారు. నేను కిచెన్‌లో బిజీ. బాబు గుక్క పెట్టి ఏడుస్తున్నాడు. వాసవిని పిలిచి ''తమ్ముడు అలా ఏడుస్తూ వుంటే కాసేపు ఎత్తుకొని ఆడించవచ్చు కదా! మమ్మీ పనిలో ఉంది. పెద్దదానివవుతున్నావు. తెలియటం లేదా?'' అంటూ ఆయన కేకలేశారు. మౌనంగా బాబుని తీసుకొని కళ్ళనీళ్ళ పర్యంతం అవుతూ అవతలికి వెళ్ళిందేకాని పెదవి విప్పి ఒక్కమాట కూడా అనలేదు.

**అడపా పద్మ**

వాసని సెవెంత్ క్లాసు అని ఈ సంవత్సరం ఇంకా శ్రద్ధగా చదువుకుంటోంది. బాబు కూడా బుల్లి బుల్లి నడకలతో వచ్చీరాని మాటలతో ముద్దు ముద్దుగా మాట్లాడుతున్నాడు. ప్రభాకర్ అయితే బాబుని వదిలి క్షణం ఉండటం లేదు. ఇంట్లో ఉన్నంతసేపు వాడితో ఆటలే ఆటలు. ఇంట్లో పని, బాబు సంరక్షణతో చాలా వీక్‌గా తయార య్యాను. బాగా నీరసంగా ఉంటుంది. డాక్టర్ దగ్గ రికి చెకప్‌కి తీసుకెళ్ళినప్పుడు చెప్పాను కూడా. అయినా అదంతా సహజమేనని, పిల్లలు పెద్దవాళ్ళు అయ్యేవరకు తల్లికి ఉండే మామూలు శ్రమే ఇదంతా భయపడవలసింది ఏమీ లేదు అని ప్రభాక ర్‌తో చెప్పారు డాక్టర్. ఇలాంటి విషయాలలో ఆయనకి ఎంతో శ్రద్ధ. అసలు ఏ విషయం అయినా చాలా కేర్ తీసుకుంటారు ఆయన. ఒకోసారి నాకు నవ్వొస్తుంది కూడా. కానీ రాధిక మరణంతో ఆయ నలో ఒకలాంటి భయం అంతర్లీనంగా ఏర్పడిందేమో అన్పిస్తుంది నాకు.

ఆరోజు ఎందుకో చాలా నీరసంగా ఉంది. మధ్యాహ్నం నుండి సాయంకాలం వరకు పడుకొనే ఉన్నాను. సాయంత్రం ఐదు గంటలప్పుడు కాలింగ్ బెల్ మోతతో మెలకువ వచ్చింది. బెడ్ రూంలో నుండి హాల్లోకి వెళ్ళేసరికి కళ్ళు తిరిగినట్లు అన్పిం చింది. ఎలాగో తలుపు తీశాను. ఎదురుగా అప్పుడే స్కూల్ నుంచి వచ్చిన వాసవి కన్పించింది. ఆ తరువాత నల్లటి సిల్క్ పరదా కళ్ళ ముందు పరుచుకున్న ఫీలింగ్. నేలమీదికి ఒరిగిపోతున్నట్లు తెలుస్తూనే ఉంది.

## చర్చనీయాంశం

**మేం చెబుతున్నది, మీరు చదువుతున్నది మనీషా కొయిరాలా గురించి. ఈ నేపాలీ భామ తన బాయ్‌ఫ్రెండ్ సెసిల్‌తో కలిసి భవిష్యత్తు గురించి చర్చించుకుంటున్నారట. మొన్నామధ్య జరిగిన ఓ ఫంక్షన్ కోసం వీరిద్దరూ చెట్టాపట్టాలేసుకుని తిరిగారట. వీరి గురించి ఆరాతీస్తున్న జనం వీరినిలా చూసి అవాక్కయ్యారట. ఆ పార్టీ మొదట్లో ఇద్దరూ ఏవేవో గుసగుసలాడుకుంటూ కన్పిస్తే కొంతసేపటికి ఆమె మాయమైందట. సెసిల్ అంటోనీ మాత్రం ఆమె కోసం తెగ వెతికాడుట. నీవెక్కడ నేనిక్కడ? అంటూ తిరుగుతున్న సెసిల్‌ని చూసి అంతా ప్చ్..అన్నార్ట.**

గుసగుసగా ఏవో మాటలు, ఎక్కడో ఫ్యాన్ తిరుగుతున్న చప్పుడు. ముక్కుకు ఏదో ఘాటైన వాసన కళ్ళమీద ఏదో పెద్ద బరువు పెట్టినట్లు ఎంత ప్రయత్నించినా తెరవలేకపోతున్నాను.

సన్నగా ఎవరిదో ఏడుపు. అది వాసవి గొంతులా ఉందే? ''ఊరుకోమ్మా! ఇంక నీవు ఇంటికి వెళ్ళు'' అమ్మ గొంతు వినబడింది. ''నిన్నటి నుండి ఏడుస్తున్నావు మీ మమ్మీకి ఏం కాదులే. ఏడవకు'' ఓదార్పుగా అంటుంది.

''వసూ లేమ్మా ఇంటికి వెళ్ళు'' ఈసారి ప్రభాకర్ గొంతు. అరె ఆయన కూడా ఇక్కడే ఉన్నారే? ఎంత ప్రయత్నించినా కళ్ళు తెరవలేకపోతున్నాను. మాటలు మాత్రం నా చెవులకు వినబడుతున్నాయి. లీలగా వెక్కి వెక్కి ఏడుస్తున్న వాసవి గొంతు పెద్దగా స్పష్టంగా అంటుంది. ''లేదు డాడీ నేను వెళ్ళను. మమ్మీ లేచే వరకు ఇక్కడే వుంటాను. అమ్మని తీసుకెళ్ళి దేవుడు చాలా అన్యాయం చేశాడు. ఇప్పుడు ఈ అమ్మ కూడా లేకపోతే నాకు పడే శిక్ష తమ్ముడికి కూడా పడుతుంది. పాపం తమ్ముడు చాలా చిన్నవాడు కదా డాడీ!''

ఛెళ్ళున కొరడాతో కొట్టినట్లు మెలకువ వచ్చింది నాకు.

అవును. బాబు ఏడీ? మెల్లిగా కదిలాను. నిదానంగా నా కళ్ళు తెరుచుకున్నాయి. నేను కదలటం చూసి అందరూ మాటలాపి నా వద్దకు వచ్చారు.



చుట్టూ చూశాను. నేను హాస్పిటల్ బెడ్ పై
ఉన్నట్లు అర్థం అయింది. తలపై సూదు
గుచ్చుతున్నట్లుగా ఒకటే పోటు. చెయ్యి పైకెత్తబో
తుంటే ''ఆ కదలకు చేతికి సెలైన్ ఉంది
అంటూ వారించింది అమ్మ. పెదవులు కూడబ
క్కుని అడిగాను ''నాకు ఏమయింది?'' అని.

''నిన్న వాసవి స్కూల్ నుంచి వచ్చినప్పు
తలుపు తీసి అలాగే ముందుకు పడిపోయావు. త
గుమ్మానికి కొట్టుకోవటంతో లోతుగా గాయ
అయి చాలా రక్తం పోయింది. వాసవి వెంటనే వా
డాడీకి ఫోన్ చేసి పిలిపించింది. హాస్పిటల్‌కి తీసు
రాగానే కుట్లు వేసి కట్టు కట్టారు గానీ చాలా రక్
పోయింది. అక్కడక్కడ రక్తం గడ్డకట్టే అవకా
ఉంది. పేషెంట్ కోమాలోకి వెళ్ళే పరిస్థితి కాబ
ఈ రాత్రి గడిస్తేగానీ చెప్పలేం అన్నారు. ప్
అప్పటి నుండి వాసవి ఏడుస్తూనే ఉంది. ద
మొర ఆలకించాడేమో ఆ దేవుడు నీవు క్షేమం
కళ్ళు తెరిచావు'' కళ్ళు తుడుచుకుంటూ చెప్పిం
అమ్మ.

దూరంగా నిలబడి బేలగా చూస్తున్న వాస
రమ్మని కళ్ళతో సైగ చేశాను. నా దగ్గరగా వ
నిల్చుంది. దాని చేతిలో ఉన్న బాబు నా మీద
దూకబోయాడు. చటుక్కున పట్టుకుం
ఇందాక వాసవి అన్న మాటలు నా చెవుల్లో మా
మ్రోగుతున్నాయి.

'ఎంత చక్కగా చెప్పింది? నాకు జరగరానిది జ
గితే బాబు తల్లిలేని వాడు అయ్యేవాడు అ
వాసవి లాగే' ఆ ఊహే భరించరానిది
ఉంది. ఇన్ని రోజులుగా నా కళ్ళ
కమ్మిన మైకం వదిలింది. నా క
ఇప్పుడు నిజంగా తెరుచుకున్నాయి.

చిన్నపిల్ల అయినా దానికున్నప
జ్ఞానం నాకు లేకుండా పోయిం
అందుకే పసి పిల్లలు దేవుడితో సమా
అంటారు. మొట్టమొదటిసారి
ప్రేమగా-

''వసూ'' అంటూ నీళ్ళు నిం
కళ్ళతో దాని చేతిని నా చేతిలోకి తీసు
న్నాను. మా ఇద్దరి చేతిమీద బాబు
చేతిని కూడా వేసి నా ముఖంలోకి చ
నవ్వుతున్నాడు.

ఇది నమ్మలేనట్లు వాసవి కళ్ళు ఆ
దంతో మరింత విశాలమయ్యా
అచ్చం దాని మనసులాగే. ఆప్యాయ
నిండిన ఆ స్పర్శ ఇది సవతి ప్రేమ కా
అని తెలియజేసిందేమో వాసవి మరిం
గట్టిగా నా చెయ్యి పట్టుకుంది.

క్షే